632 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం నాడు జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలకు 632 మంది గైర్హాజరయినట్లు ఆర్ఐఒ సురేష్‌బాబు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 29,788 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 29,156 మంది హాజరయ్యారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 99 పరీక్ష కేంద్రాల్లో ఒకేషనల్‌కు సంబంధించి 2585 మందికి గాను 2493 మంది హాజరయ్యారు. 92 మంది గైర్హాజరయ్యారు. తెలుగుకు సంబంధించి 27,203 మందికి గాను 26,663 మంది హాజరయ్యారు. 540 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పరీక్షల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ లేవని అన్నారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, డిఇసి మెంబర్లు, హైపవర్ కమిటీ మెంబర్ లు, జిల్లా అబ్జర్వర్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పోలీసులు పరీక్ష కేంద్రాలు వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు. సెంటర్ల వద్ద మెడికల్ సిబ్బందిని కూడా ఉంచారు.

మళ్లీ నిరాశే..!

- సాగునీటి రంగానికి లభించని ప్రాధాన్యత
- తుంగభద్ర, హంద్రీనీవాకు కనిపించని కేటాయింపులు
- విశ్వవిద్యాలయాల పరిస్థితి అంతే..

రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి జిల్లాకు మరోసారి నిరాశే మిగిలింది. శుక్రవారం నాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నామమాత్రపు కేటాయింపులు కూడా లేకపోవడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. ప్రధానమైన ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు మొక్కుబడిగానే సాగాయి. హంద్రీనీవా వెడల్పు, తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణకు ప్రాధాన్యత ఈ బడ్జెట్‌లో లభిస్తుందని అందరూ ఆశించారు. అయితే ఆ ఆశలు పెద్దగా ఫలించలేదు. ప్రభుత్వం పాత వాటి నిర్వహణకే పరిమితమైంది. విద్య, ఇతర రంగాలకు సైతం నామమాత్రపు కేటాయింపులే జరిగాయి.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రాష్ట్ర బడ్జెట్ తీరు యథావిధే అన్నట్టుగా ఉంది. ఎప్పటిలాగానే ఈ ఏడాది నిధుల కేటాయింపులు మొక్కుబడే అని చెప్పాలి. వ్యవసాయాధారిత జిల్లాగానున్న ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల మెరుగు చాలా అవసరముంది. కాని రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి ప్రాజెక్టులకు పెద్దగా నిధుల కేటాయింపులు చేయలేదు. నిర్వహణకు తగ్గట్టుగానే నిధులు కేటాయించింది. జిల్లాకు ప్రధాన జలవనరుగానున్న తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ పరిస్థితి చాలా అధ్వాన్నంగా మారింది. నీటి ప్రవాహ సమయంలో ఎప్పుడు ఎక్కడ గండ్లు పడుతాయోనన్న భయం ఇంజనీరింగ్ అధికారులను సైతం వేధిస్తోంది. ఆ కిందనున్న మిడ్ పెన్నార్ దక్షిణ కాలువ ఆధునీకరణ పనులు ఆగిపోయాయి. పిఎబిఆర్ డ్యామ్ కింద భూసేకరణ చేపట్టాల్సి ఉంది. వీటన్నింటికీ సుమారు వెయ్యి కోట్లకుపైగా నిధులు అవసరమవుతాయని తుంగభద్ర అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు బడ్జెట్‌కు ప్రతిపాదనలు పంపారు. ఇందులో కనీసం రూ.250 కోట్ల వరకైనా నిధులు ఈ ఏడాది బడ్జెట్‌లో వస్తాయని అంచనా వేశారు. కాని ప్రభుత్వం గతేడాది తరహాలోనే నిధులను నామమాత్రంగానే కేటాయించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు రూ.112.96 కోట్లు కేటాయించి, రూ.111.17 కోట్లు మాత్రమే మంజూరు చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి అంటే 2023-24కుగానూ రూ.117.19 కోట్లు మాత్రమే కేటాయించింది. ఇక జిల్లాకు మరో ప్రధాన సాగునీటి ప్రాజెక్టుగానున్న హంద్రీనీవా పరిస్థితి ఇదే రకంగా ఉంది. 2022-23 సంవత్సరంలో కేటాయింపుల కంటే అధికంగానే నిధులు మంజూరు చేసింది. ఇందులో అత్యధికం విద్యుత్ బిల్లుల చెల్లింపులే ఉండటం గమనార్హం. హంద్రీనీవాకు 2022-23 సంవత్సరంలో ర.337.97 కోట్లు కేటాయించి రూ.1255.77 కోట్లు మంజూరు చేసింది. ఇందులో రూ.674 కోట్లు విద్యుత్ బిల్లుల పాత బకాయిల చెల్లింపులున్నాయి. తక్కిన వాటికి అక్కడిక్కడ పనులకు మంజూరు చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.270.14 కోట్లతోనే సరిపెట్టింది. హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తామని ప్రకటించి ఆరు వేల కోట్లతో టెండర్లు సైతం పిలిచారు. ఇవి పూర్తి చేయాలంటే ఈ నిధుల కేటాయింపులు ఏ మాత్రం సరిపోయే అవకాశం లేదు.

ఉన్నత విద్యకు అంతంతే...

ఉన్నత విద్యకు అంతంత మాత్రంగానే రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. జిల్లాలో రెండు విశ్వవిద్యాలయాలున్నాయి. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి 2022-23 బడ్జెట్‌లో రూ.65.87 కోట్లు కేటాయించి, రూ.78.37 కోట్లు మంజూరు చేసింది. 20223-24 సంవత్సరానికిగానూ రూ.71.14 కోట్లు కేటాయించింది. అనంతపురం జెఎన్‌టియుకి 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.53.01 కోట్లు కేటాయించి రూ.49.47 కోట్లు మాత్రమే మంజూరు చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.57.25 కోట్లు కేటాయించింది. ఇలా ప్రధానమైన వాటికి నిధులు కేటాయింపులు నామ మాత్రంగానే జరిగాయన్న విమర్శలు విపక్షాల నుంచి వ్యక్తమవుతోంది.

అప్పుల్లోనే పురోగతి

శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అప్పుల్లో పురోగతి, అభివృద్ధిలో తిరోగతి వైపు నడిపించేలా ఉంది. కేటాయింపులు జనాభాకు అనుగుణంగా చేయలేదు. అన్ని పథకాలకు నిధులు కుదించేశారు. నీటి ప్రాజెక్టుల నిర్మాణం తదితర వాటిలో ప్రాధాన్యత ఇవ్వలేదు. కర్నాటక ప్రభుత్వం అప్పర్ భద్ర నిర్మాణం చేపడుతుంటే ప్రస్తావనే చేయని పరిస్థితి. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన మూలధన పెట్టుబడి రూ. 30 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. గత ఏడాది రూ.32 వేల కోట్లు కేటాయించి రూ. 18 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలపై భరోసా ఇవ్వని పరిస్థితి ఉంది. ఉపాధి హామీ పథకం నిధులు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలకు దారి మళ్లించారు. 40 రోజులు మాత్రమే పని దినాలు కల్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి చర్యలు ప్రకటించని పరిస్థితి ఉంది. కొత్త పింఛన్ల పెంపుదలకు చర్యలు లేవు. జిల్లా ప్రజా ప్రతినిదులు గొంతు విప్పి జిల్లా అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపులు సాధించాలి.

వి.రాంభూపాల్,సిపిఎం జిల్లా కార్యదర్శి.

ఎన్నికల బడ్జెట్

రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఎన్నికల దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టిన బడ్జెట్‌లా ఉంది. నవరత్నాల పేరుతో ఓట్లు వేయించుకోవడానికి చేసిన ప్రయత్నంలా ఉంది. రాయలసీమలో తాగు, సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వలేదు.వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. సంక్షేమ పథకాలు చూపుతూ ఓట్లు కొల్లగొట్టేందుకు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లా ఉంది. ఎన్నికల లాభాపేక్ష బడ్జెట్‌లా ఉంది.

సి.పెద్దన్న,సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి.

చేనేతలకు మొండిచేయి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సారి బడ్జెట్‌లో చేనేతలకు అన్యాయం చేసిందని, దానిని కొనసాగిస్తూ ఈసారి కూడా అదే పునరావృతం అయ్యింది. ఎన్నికల మునుపు చేనేతలను ఆదుకునేలా బడ్జెట్లో రూ.1000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిలబెట్టుకోలేక పోయారు. రాష్ట్రంలో చేనేతల జనాభా అధికంగా ఉన్న కేవలం నామమాత్రంగా రూ.200 కోట్లు మాత్రమే నిధులు కేటాయించడం సరికాదు. ప్రస్తుత బడ్జెట్ నేతన్ననేస్తం పథకానికే సరిపోతోంది. చేనేత పాలసీని అమలు చేయకపోవడం చూస్తుంటే, చేనేతల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రేమ ఉందో అర్థం అవుతోంది.

పోలా రామాంజినేయులు,
ఏపీచేనేత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు.

రైతులకు అన్యాయం

బడ్జెట్‌లో రైతులకు ప్రాధాన్యత ఇవ్వకుండా నిరాశపరిచారు. గత సంవత్సరం కేఆయించిన నిధులకంటే రూ.2 వేల కోట్లు కుదించేశారు. సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణాలు చేస్తామని గొప్పలకే సరిపెట్టారు.

ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి,
ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి .

మండలి ఫలితాలు ఉత్కంఠభరితం

◆ కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు ◆ ఉపాధ్యాయ స్థానంలో రామచంద్రారెడ్డికి ఆధిక్యత

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా సాగుతోంది. అనంతపురం జెఎన్‌టియు కళాశాలలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల ఓట్ల లెక్కింపు గురువారం ఉదయం ప్రారంభమైంది. రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి సమక్షంలో బ్యాలెట్ బాక్సులను తెరిచారు. కళాశాలలో ఉపాధ్యాయ, పట్టభద్ర నియోజక వర్గాలకు విడివిడిగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరిగింది. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఉపాధ్యాయ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రారంభం అవగా, రాత్రి 8గం॥గంటల సమయం నుంచి పట్టభద్రుల ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. అంత వరకు కట్టలు కట్టి ఓట్ల లెక్కింపును ప్రారంభించారు. మొదటి రోజు సాయంత్రానికి ఉపాధ్యాయ ఫలితాలు వెలువడతాయని భావించినప్పటికీ రాత్రి వరకు కొనసాగాయి. మొదట ప్రాధాన్యతలో ఎవరికీ 50 శాతం ఓట్లు దాటకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరిగింది.

ఉపాధ్యాయ స్థానంలో రామచంద్రారెడ్డికి ఆధిక్యత

ఉపాధ్యాయ నియోజకవర్గం ఓట్ల లెక్కింపులో మొదటి ప్రాధాన్యత ఓట్లను రెండు రౌండ్లలో లెక్కింపు పూర్తయింది. ఈ కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన 14 టేబుళ్లలో టేబుల్‌కు ఒక రౌండుకు వెయ్యి చొప్పున లెక్కింపు జరిగింది. రెండు రౌండ్లలో పోలైన 25,879 ఓట్ల లెక్కింపు జరిగింది. ఈ రౌండ్‌లో మొత్తం 608 ఓట్లు చెల్లని ఓట్లుగా పక్కకు తొలగించారు. తక్కిన 25271 ఓట్లను లెక్కించారు. ఇందులో వైసిపి మద్దతుదారుడిగానున్న ఎంవి.రామచంద్రారెడ్డికి 8846 ఓట్లు వచ్చాయి. ఒంటేరు శ్రీనివాసరెడ్డికి 6853 ఓట్లు రాగా, సిట్టింగ్ ఎమ్మెల్సీగానున్న పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి 4162 ఓట్లు వచ్చాయి. డాక్టర్ చామల అనిల్‌కుమార్‌రెడ్డికి 3212 ఓట్లు, జివి.నారాయణరెడ్డికి 1345, డాక్టర్ ఎస్.మాధవరావుకు 354, అనిల్ కుమార్‌రెడ్డికి 186 ఓట్లు, దాసరి రామశేషయ్యకు 187, చామల రామలక్ష్మికి 24 ఓట్లు, పొన్నతోట గంగాధర్ రెడ్డికి 13, పి.శ్రీనివాసరావుకు 16 ఓట్లు వచ్చాయి. పోలైన ఓట్లలో ఎవరికీ 50 శాతం ఓట్లు మొదటి ప్రాధాన్యతలో దాటకపోవడంతో తక్కువ వచ్చిన ఓట్ల నుంచి రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఇందులో ఫలితాలు ఏ రకంగా మారనున్నాయన్నది అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

పట్టభద్రుల్లోనూ పోటాపోటీ

పట్టభద్రుల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కూడా పోటాపోటాగా కొనసాగుతోంది. 24 టేబుళ్లలో జరుగుతున్నన ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ వైసిపి, టిడిపి మధ్య పోటాపోటీగా ఓట్లు వచ్చాయి. వైసిపి మద్దతుదారుడు వెన్నపూస రవీంద్రరెడ్డికి 9664 ఓట్లు రాగా, టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి 8837 ఓట్లు, వచ్చాయి. పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజుకు 1838 ఓట్లు వచ్చాయి. శుక్రవారం నాటికి పట్టభద్రులు ఫలితం ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఫలితాలపై అభ్యర్థు ల్లోనూ, ఇటు ప్రజల్లోనూ ఉత్కంఠ కొనసాగుతోంది.

ఓట్లను కట్టలుగా కడుతున్న కౌంటింగ్ సిబ్బంది

పోలైన ఓట్లను ఏజెంట్లకు చూపుతున్న కౌంటింగ్ సిబ్బంది

మహిళ అనుమానాస్పద మృతి

మృతదేహంతో ప్రియుడి ఇంటిముందు బంధువుల ఆందోళన

ప్రజాశక్తి-కదిరి అర్బన్

ఓ మహిళ అనుమానాస్పద మృతి ఘటన కదిరి పట్టణంలో గురువారం నాడు దుమారం రేపింది. ఆమెతో సహజీవనం చేస్తున్న ప్రియుడే చంపి, ప్రమాదంగా చిత్రీకరిస్తున్నారని ఆరోపిస్తూ మృతురాలి బంధువులు మహిళ మృతదేహంతో ప్రియుడు ఇంటి ముందు ధర్నాకు దిగారు. న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. బాధితులు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. అమడగూరు మండలానికి చెందిన రమాదేవికి పెళ్లై ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈమె భర్త ఆరు నెలల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తరువాత కొంతకాలనికి ఈమె కదిరి పట్టణం పార్థసారథి నగర్‌కు చెందిన మహేష్ అనే వ్యక్తితో వెళ్లిపోయింది. వీరిద్దరూ హైదరాబాద్‌లో సహజీవనం చేస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో ద్విచక్రవాహనంలో వెళ్తూ రమాదేవి ప్రమాదానికి గురైందని మహేష్ ఆమె కుటుంబ సభ్యులకు తెలిపారు. తరువాత పరిస్థితి విషమించి ఆమె మృతి చెందినట్లు చెప్పాడు. అనంతరం ఆ యువకుడు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని కనిపించకుండా పారిపోయాడు. రమాదేవి మృతదేహాన్ని ఆమె కుటుంబ సభ్యులు గురువారం నాడు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి నుంచి కదిరికి తీసుకునిచ్చారు. ఆమెతో సహజీవనం చేస్తున్న వ్యక్తి రమాదేవిని చంపి, ప్రమాదంగా చిత్రీకరించాడంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ కదిరి పట్టణంలోని మహేష్ ఇంటి వద్ద మృతదేహంతో ఆందోళన చేపట్టారు. అయితే అప్పటికే మహేష్ కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి అందరూ పారిపోయారు. తమకు న్యాయం చేయకపోతే మృతదేహాన్ని మహేష్ ఇంట్లోనే ఖననం చేస్తామని బాధితులు తెలిపారు. పోలీసులు కలుగజేసుకుని ఇప్పటికే ఈ ఘటనపై అమడగూరు పోలీసు స్టేషన్ పరిధిలో విచారణ జరుగుతోందని, దీనిపై మరింత లోతైన దర్యాప్తు చేపట్టి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో బాధితులు ఆందోళన విరమించారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి చివరికి ప్రాణత్యాగం చేసి ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కలవల రామ్‌కుమార్ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని గురువారం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన మహనీయుడన్నారు. తెలుగువారికి ప్రత్యేకంగా రాష్ట్రంఉండాలనే తపనతో పొట్టిశ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపటి చివరికి ప్రాణ త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించి తెలుగువారి గుండెల్లో అమరజీవిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి రేపాకుల సురేష్‌బాబు, జాయింట్ సెక్రటరీ గ్రంథే శ్రీనివాసులు, నాయకులు పెనుజూరు నాగరాజు, కృష్ణమూర్తి, ఓవీ.ప్రసాద్, వాసవీ మహిళా మండలి అధ్యక్షురాలు పొలమడ రూపారాగిణి, నల్లపేటమంజు, యువజన సంఘం నాయకులు అంబటి అవినాష్, అవోపా జిల్లా ఇన్‌ఛార్జి అన్నా లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు డాక్టర్ శోభానగేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ధర్మవరం గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అంజలి సౌభాగ్యవతి, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాముల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యసంఘం నాయకులు

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి

నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట

ప్రజాశక్తి-కదిరి

రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులు, కర్షక, కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. లోకేష్ యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకలచెరువు మండలంలో ముగించుకుని శుక్రవారం సాయంత్రం శ్రీసత్యసాయి జిల్లాలోని కదిరి నియోజకవర్గంలోని ప్రవేశించనుంది. దీంతో నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో లోకేష్‌కు భారీ స్వాగతం పలికేందుకు టిడిపి శ్రేణులు సమాయత్తం అవుతున్నారు. ఈ సందర్భంగా కందికుంట మాట్లాడుతూ నేడు సాయంత్రం తనకల్లు మండలం చీకటిమానపల్లిలోకి లోకేష్ పాదయాత్ర ప్రవేశించనున్నట్లు తెలిపారు. ఆరోజు చీకటిమానపల్లి విడిది కేంద్రంలోనే బస చేయనున్నట్లు తెలిపారు. 18న ఉదయం పాదయాత్ర ప్రారంభమై గంగసానిపల్లి మీదుగా కొక్కంటి క్రాస్ తనకల్లు మండలం ఎర్రగుంటపల్లి సమీపం వరకూ సాగనున్నట్లు తెలిపారు. ఆరోజు రాత్రికి బస అక్కడే చేయనున్నట్లు తెలిపారు. తిరిగి 19న ప్రారంభమై నల్లచెరువు మండలం జోగన్నపేట వద్ద బస చేయనున్నట్లు తెలిపారు. 20. ఉదయం కదిరి మండలంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసే సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ముస్లింలు, బంగారు దుకాణాల యజమానులతో మాట్లాడి రాత్రికి కదిరి ఆర్డీఓ కార్యాలయం ముందు బస చేయనున్నట్లు తెలిపారు. కావున యువతీ, యువకులు, నిరుద్యోగులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

చీకటిమానపల్లి వద్ద విడిది ఏర్పాట్లను పరిశీలిస్తున్న కదిరి, ధర్మవరం నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు కందికుంట వెంకటప్రసాద్, పరిటాల శ్రీరామ్, దితరులు

విడిది ఏర్పాట్లు పరిశీలన

తనకల్లు : మండల పరిధిలోని చీకటిమానపల్లి వద్ద టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బస ఏర్పాట్లను కదిరి, ధర్మవరం నియోజకవర్గాల టిడిపి ఇన్‌ఛార్జిలు కందికుంట వెంకటప్రసాద్, పరిటాల శ్రీరామ్ గురువారం పరిశీలించారు. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకుని నేడు సాయంత్రం కదిరి నియోజకవర్గంలోని చీకటిమానపల్లి వద్దకు చేరుకుని అక్కడే బస చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, తెలుగు యువత మండల కన్వీనర్ కావడి ప్రవీణ్‌కుమార్, నాగేంద్రప్రసాద్ కోటిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రవీంద్రారెడ్డి, చిలకల షామీర్, తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి అర్బన్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ వైసిపి అసమర్థ పాలనను ప్రజలకు వివరిస్తూ లోకేష్ 400 రోజులు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర యువగళం పేరుతో చేపట్టారన్నారు. చరిత్రలో ఇంతవరకు 4వేల కిలోమీటర్ల పాదయాత్ర ఎవరు చేయలేదన్నారు. ఈనెల 17న పాదయాత్ర సత్యసాయి జిల్లాలో ప్రారంభమవుతుందన్నారు. తనకల్లు, నల్లచెరువు, కదిరి మండలాల మీదుగా పాదయాత్ర 21న పుట్టపర్తి నియోజకవర్గంలోకి చేరుతుందన్నారు. ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున తెలుగు యువత, నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్ర షెడ్యూల్

కదిరి మండలం నుంచి ఈనెల 21 మధ్యాహ్నం 2:30 గంటలకు నల్లమాడ మండలం పులగం పల్లికి పాదయాత్ర చేరుతుందన్నారు. భోజన విరామం తర్వాత వణుక వారి పల్లి వరకు పాదయాత్ర సాగుతుందన్నారు. ఉగాది పండుగ కారణంగా 21వ తేదీ రాత్రి హైదరాబాదుకు లోకేష్ బయలుదేరి వెళ్తారన్నారు. పండుగ విరామం తర్వాత 25 ఉదయం నుంచి తిరిగి పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. అక్కడి నుంచి గాజుకుంటపల్లి నుండి ఓడిసికి చేరుకుంటుందని అక్కడ బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. ఆ రాత్రి రామయ్యపేటలో బస చేస్తారన్నారు. 26న ఉదయం బయలుదేరి మహమ్మదాబాద్ క్రాస్ చేరుకుంటారన్నారు. అక్కడ వడ్డెర్లతో సమావేశమవుతారన్నారు. అల్లాపల్లి మీదుగా గోరంట్ల మండలంలోకి ప్రవేశిస్తారు అన్నారు. గోరంట్ల మీదుగా పాలసముద్రం క్రాస్ నుంచి సోమందేపల్లి, పెనుకొండ మీదుగా పాదయాత్ర సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మండల కన్వీనర్ రామాంజనేయులు, కొత్తచెరువు కన్వీనర్లు రామకృష్ణ, శ్రీనివాసులు, బుక్కపట్నం కన్వీనర్ మల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, నాయకులు శ్రీరామ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, అంబులెన్స్ రమేష్, పుల్లప్ప, సయ్యద్‌బాషా, దారపనేని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కనగానపల్లి : రేపటి నుంచి సత్యసాయి జిల్లాలోకి ప్రవేశించనున్న టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వనర్ యాతం పోతలయ్య, రాష్ట్ర కార్యదర్శి నెట్టెం వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీమంత్రి పరిటాల సునీత సూచన మేరకు ప్రతి గ్రామ నుంచి కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొనాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి బిల్లే భాస్కర్, సీనియర్ నాయకులు సుధాకర్‌చౌదరి, బాల నరసింహులు, శంకర్‌రెడ్డి, రాజకృష్ణ, దేవరాజు, బిల్లే దాము, తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి నాయకులు ఎద్దులపల్లి హరి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈనేపథ్యంలో నేడు జిల్లాలోకి ప్రవేశించనున్న పాదయాత్రలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నల్లచెరువు : నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రలో భాగంగా విడిది, సభా ప్రాంగణాల ఏర్పాట్లను కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్, మురళి, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బత్తలపల్లి : అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై మండల పరిధిలోని గంటాపురం క్రాస్ వద్ద గురువారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... ధర్మవరం పట్టణానికి చెందిన నబిరసూల్ ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి నుంచి గంటాపురం గ్రామానికి వెళ్లేందుకు క్రాస్ అయ్యాడు. ఇదే సమయంలో బత్తలపల్లి నుంచి ముదిగుబ్బ వైపు ఉన్న డాబా వద్దకు ద్విచక్రవాహనంలో వెళ్తున్న ధర్మవరం పట్టణానికి చెందిన సాయి ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో నబిరసూల్ తలకు బలపైన గాయాలయ్యాయి. సాయికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనం అక్కడికి చేరుకుని క్షతగాత్రులను ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ దారుణ హత్య

హిందూపురం : హిందూపురం రూరల్ మండలం కొటిపి పంచాయతీ బసవేశ్వర కాలనీకి చెందిన సరస్వతి (35) బుధవారం రాత్రి హత్యకు గురైనట్లు అప్‌గ్రేడ్ స్టేషన్ సిఐ ఎం. కృష్ణారెడ్డి తెలిపారు. సరస్వతి గత 10 సంవత్సరాలుగా కర్నాటక రాష్ట్రం హీరేబిదనూరుకు చెందిన అజీమ్‌తో సహజీవనం చేస్తోందన్నారు. వీరిద్దరు బుధవారం డబ్బుల విషయంలో గొడవ పడ్డారని అజీమ్ సరస్వతిని కొట్టి గొంతు నులిమి హత్య చేసినట్లు నిర్ధారణ అయిందని అన్నారు. మృతిరాలి తల్లి సావిత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేకాట స్థావరంపై దాడులు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణ సమీపంలోని ముదిరెడ్డి పల్లి సుభాష్‌నగర్ వద్ద బయలు జాగాలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై వన్‌టౌన్ సిఐ ఈరన్న తన సిబ్బందితో కలిసి గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక చోట పేకాట ఆడుతున్న 27 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి నుంచి రూ.80,500 నగదు, 6 ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ముదిగుబ్బ : మండల పరిధిలోని పొడరాళ్లపల్లి గ్రామానికి చెందిన కస్తూరి శివకుమార్ (32) కుటుంబానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిలక మధుసూదన్‌రెడ్డి గురువారం రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. బుధవారం అర్ధరాత్రి కాళ్లు జారి మిద్ది పైనుంచి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం మధుసూదన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివకుమార్ జనసేన పార్టీలో చురుగ్గా పాల్గొంటున్నట్లు తెలిపారు. అలాంటి కార్యకర్త మృతిచెందడం తీరనిలోటన్నారు. మృతుని భార్య నీటి, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరికి తరలించినట్లు పట్నం ఎస్ఐ శరత్‌చంద్ర తెలిపారు.

ఉచిత కంటి పరీక్షలు

గోరంట్ల : మండలంలోని కమ్మవారిపల్లి లో జనహిత సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ కష్ణమోహన్ 80 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 38 మందికి కంటి ఆపరేషన్లు చేయాల్సుంటుందని చెప్పారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరానికి సర్పంచి చాపట్ల శివశంకర్ రెడ్డి సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

ఓబులదేవరచెరువు : మండల పరిధిలోని ఆకుతోటపల్లి, గాజుకుంట్లపల్లి గ్రామాలలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్య అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ పాడిఆవులకు ఈ వ్యాధి సోకినచో పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. గాలి కుంటు వ్యాధి టీకాలను ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందని పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు 211 పశువులకు టీకాలు వేశామన్నారు ఈ కార్యక్రమంలో పవన్, జోష్ణ కుమార్ నాయక్, గోపాల్ మిత్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లు పెంచండి

కొత్తచెరువు : శ్రీ సత్య సాయి జిల్లాలో పంచాయతీల్లో పేరుకుపోయిన ఇంటి పన్నుల బకాయిలు వసూళ్ల శాతాన్ని పెంచాలని డిపిఓ విజయ్ కుమార్ రెడ్డి పంచాయతీల కార్యదర్శులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన గురువారం తలమర్ల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పంచాయతీలో పేరుకుపోయిన బకాయిలను ఈనెల 31వ తేదీ లోపల వసూలు చేయాలని సూచించారు 2023 - 24 సంవత్సరానికి గాను ఐదు కోట్లరూపాయలు వసూలు చేయాల్సుండగా నాలుగు కోట్ల రూపాయలు మాత్రమే వసూలు చేశారన్నారు. మార్చి 31వ తేదీ లోపల జిల్లాలోనే 32 మండలాల్లో ఉన్న గ్రామ పంచాయతీల్లో మిగిలిన బకాయిలను వసూలు చేసి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నాగరత్న, కార్యదర్శి రామ్ గోపాల్ రెడ్డి, సచివాలచ సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

పుట్టపర్తి రూరల్: విజయవాడలో మార్చి 24 న జరిగే దళిత,గిరిజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చెయ్యాలని ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పిలుపునిచ్చారు. స్థానిక శిల్పారామంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఆసాది గంగిశెట్టి , రాయలసీమ జిల్లాల కన్వీనర్ పెదపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశపు కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ పుట్టపర్తి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ , పట్టణ కోకన్వీనర్ రాజు, పెనుకొండ నరసింహులు, పోతులప్ప నారాయణ, చిలమత్తూరు ఆదిమూర్తి, సీనియర్ నాయకులు మేకల నరసింహులు , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి పిహెచ్‌సి తనిఖీ

బత్తలపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర కుష్టు వ్యాధి నియంత్రణ అధికారి (జాయింట్ డైరెక్టర్-లెప్రసీ) డాక్టర్ దేవసాగర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని కుష్టువ్యాధిగ్రస్తుల వివరాలు, చికిత్సలు, జనవరి నెలలో జరిగిన ఎల్సీడీసీ కార్యక్రమం సర్వే, 20 సంవత్సరాల కాలంలో చికిత్స పొందిన వారి వివరాలు, అంగవైకల్యం బారిప పడ్డ వ్యాధిగ్రస్తులు (డిఫార్మటీస్)కు అందించాల్సిన చికిత్స వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన వివరాలతో సంతృప్తి చెందని ఆయన సిబ్బంది పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేడీ వెంట శ్రీసత్యసాయి జిల్లా టీవీ, లెప్రసీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ తిప్పయ్య, పీహెచ్‌సీ వైద్యులు గంగిరెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

పుట్టపర్తి రూరల్ : జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హల్‌లో పొట్టి శ్రీ రాములు గారి చిత్రపటానికి ఎస్పీ శ్రీ రాహుల్ దేవ్ సింగ్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణలో పొట్టి శ్రీ రాములు పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ కెవి. రామకృష్ణ ప్రసాద్, ఎస్ బి డి ఎస్ పి ఉమా మహేశ్వర రెడ్డి గారు, ఏ ఆర్ డి ఎస్ పి విజయ కుమార్ , ఏవో సుజాత ఎస్ బి సీఐ రవీందర్ రెడ్డి ఏ ఆర్ అడ్మిన్ ఆర్ ఐ టైటస్ ఆర్ఎస్ఐ లు, పోలీస్ కార్యాలయ సిబ్బంది , ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో: శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని కలెక్టరు బసంత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కలెక్టర్ ఇతర సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మఒడి వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి : ఓం సంగీత నృత్య కోలాట శిక్షణా సంస్థ, అనంతపురం వారి ఆధ్వర్యంలో అమ్మఒడి వృద్ధాశ్రమంలో అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం ఘనంగా నిర్వహించారు. బి కుందనిక పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో దేవరకొండ కౌసల్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చిన్నప్పటి నుంచే పెద్దలను గౌరవించేలా పిల్లలను తల్లిదండ్రులు తయారు చేయాలన్నారు. పెద్దలను గౌరవించినప్పుడే ఇలాంటి అనాథ శరణాలయాలు ఉండవన్నారుఅనంతరం బి కుందనిక పుట్టిన రోజు వేడుకలను అమ్మఒడి వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఆ తర్వాత పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు కోలాటం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ యడవల్లి సుబ్రహ్మణ్యం, వి ఆర్ ఓ కరణం శ్రీధర్ రావు, తేజోవతి, కుందేనిక, గీత, శిరీష, స్వామి రావు, సమృద్ధి, ప్రభాకర్, రాధా, లాస్య ప్రియ, దర్శిని, దీపిక, కవిత, నిహారిక, ఓం సంగీత నృత్య కోలాట శిక్షణా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో 'ఆత్మ బంధువులు'

పుట్టపర్తి రూరల్ : మండలంలోని కాక చుట్టుపక్కల మండలాలల్లో ఏ అనాథ మృతదేహం ఉన్నా, లేక సమాచారం అందుకున్నా అన్ని తామై మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించ నున్నామని పుట్టపర్తికి చెందిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు షామీర్ తెలిపారు. ఇందులో భాగంగా పుట్టపర్తి పట్టణం గోకులంలో నివాసం ఉంటున్న ఏలూరు జిల్లాకు చెందిన ఎం. భద్రం (50) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. అతని అంత్యక్రియలకు బంధువులు కానీ మిత్రులు గాని అందుబాటులో లేని కారణంగా కాలనీవాసులు కిద్మత్ ఏ ఖల్కా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులైన షామీర్, కానిస్టేబుల్ రవి, సాయి, మాతంగి, షాకీర్, చాంద్, షమీవుల్లాకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అమృత వాటర్స్ వారు ఏర్పాటు చేసిన వైకుంఠరథంలో భద్రం అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. తమ సేవలను వినియోగించుకోవడానికి కుల మత, వర్గ, బేధాలు లేవని ఎవరైనా ఆపన్న హస్తం అడిగితే అందించగలమని షామీర్ తెలిపారు. సంప్రదించాల్సిన వారు 9603651517 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

నేడు జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం సమావేశం

పుట్టపర్తి రూరల్ : శ్రీ సత్య సాయి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం సమావేశం స్థానిక శిల్పారామంలో శుక్రవారం నిర్వహించనున్నట్లు డీలర్ల సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు వారు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక శిల్పారామం నందు శ్రీ సత్య సాయి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట రంగారెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు,మండల అధ్యక్షులు, కార్యదర్శులు, టౌన్ అధ్యక్షులు, కార్యదర్శులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో రేషన్ డీలర్లు సమస్యలను చర్చించనున్నట్లు వారు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం

ప్రజాశక్తి-హిందూపురం

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు దశలవారిగా ఉద్యమాలను చేపడుతామని రెవిన్యూ ఉద్యోగ సంఘం నాయకులు అన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు నల్ల బ్యాడ్జీలు ధరించి రెవిన్యూ సిబ్బంది విధులకు హాజరయ్యారు. బోజన విరామ సమయంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నప్పటికి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించే వరకు దశల వారీగాఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగ సంఘం నాయకులు రవీంద్ర రెడ్డి, రాజేంద్ర, ప్రభాకర్, శివనంద, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాకి లెక్కల బడ్జెట్ : పల్లె

పుట్టపర్తి అర్బన్ : వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాకి లెక్కల బడ్జెట్‌లా ఉందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి విమర్శించారు. బడ్జెట్ పై పల్లె మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బలా కేటాయింపులు ఉన్నాయన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లో పావలా వంతు కూడా ఖర్చు పెట్టరని ఇది అంకెల గారడిగా నిలుస్తోందని అన్నారు. వ్యవసాయ రంగానికి తీరని అన్యాయం చేశారని, సాగునీటి ప్రాజెక్టుల కేటాయింపులు దారుణంగా ఉన్నాయని అన్నారు. నిరుద్యోగ యువతకు మొండి చేయి చూపారన్నారు. గ్రామీణ అభివృద్ధి అయితే మరింత దారుణమన్నారు. ఈ బడ్జెట్లో బలహీన వర్గాలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇదే వైసీపీకి చివరి బడ్జెట్ అని మరోసారి ప్రజలు అవకాశం ఇవ్వరని వ్యాఖ్యానించారు.

పాఠశాలకు పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని వాసవి క్లబ్ నిర్వహకులు గురువారం కల్లూరు సుబ్బరావు ఓరియంటల్ హై స్కూల్ విద్యార్థులకు గురువారం ఇంగ్లీష్, తెలుగు నిఘంటవులు అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అద్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతు విద్యార్థుల కోసం పొట్టి శ్రీరాములు జయంతిని పురష్కరించుకుని పుస్తకాలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పెన్నోబులం, క్లబ్ నిర్వహకులు కళా హరికుమార్, కుమార్, దాసా గంగాధర్, కళ్యాణ్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

పుట్టపర్తి అర్బన్ : ఎన్నికల సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణం లోని సాయిబృందావన్ హోటల్‌లో యుటిఎఫ్ పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ డిఎలను ఇవ్వాలని ఆర్జిత సెలవులను మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఆయా మండలాలకు నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పరిశీలకులుగా కోనంకి చంద్రశేఖర్, భాస్కర్ వ్యవహరించారు.

నూతన కార్యవర్గాల ఏర్పాటు

పుట్టపర్తి మండల గౌరవ అధ్యక్షులుగా లక్ష్మీ నరసప్ప, అధ్యక్షులుగా రవీంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్, కోశాధికారిగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, కొత్తచెరువు మండల గౌరవ అధ్యక్షులుగా హెచ్ భాస్కర్, అధ్యక్షులుగా పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా శివయ్య, ఉపాధ్యక్షులుగా అప్పులప్ప, బుక్కపట్నం మండల గౌరవ అధ్యక్షులుగా రామాంజనేయులు, అధ్యక్షులుగా శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా వెంగమనాయుడు, ఉపాధ్యక్షులుగా సుధాకర్, మంజుల తదితరులను ఎన్నుకున్నారు.

గాండ్లపెంట : యుటిఎఫ్ మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి తెలిపారు. ఎన్నికల పరిశీలకుడు డి శ్రీనివాసులు వ్యవహరించారన్నారు. యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులుగా వైవి సుబ్బారెడ్డి, అధ్యక్షులుగా ఖాదర్‌బాషా, ఉపాధ్యక్షులుగా లక్ష్మీప్రసాద్, రజినితో పాటు మరికొంతమందిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామసుబ్బయ్య, నాగరాజు, రాజశేఖర్, అరుణ, శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు

నల్లచెరువు : మండల కేంద్రంలో గురువారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి హాజరయ్యారు. ఈసందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఆనంద్, అధ్యక్షులుగా నజీర్‌బాషా, సహాధ్యక్షులుగా మహబూబ్ బాషా, సుగుణ, ప్రధాన కార్యదర్శిగా రవి వర్ధన్ రెడ్డి, కోశాధికారిగా రమేష్ బాబు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఆజంబాషా, కార్యదర్శులుగా వేణుగోపాల్ రావు, గంగయ్య, యుగంధర్ రెడ్డి, ఇర్ఫాన్‌బాషా, దాదాపీర్, ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కదిరి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్ రద్దు చేస్తూ తీర్మానం చేయాలని యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. జిల్లా లోని కదిరి గ్రామీణ మరియు కదిరి పట్టణ యుటిఎఫ్ నూతన శాఖలను గురువారంఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి హాజరై ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి డి. శ్రీనివాసులు వ్యవహరించారు. కదిరి గ్రామీణ మండల గౌరవ అధ్యక్షులుగా మహమ్మద్ హనీఫ్, అధ్యక్షులుగా నాగరాజు, సహాధ్యక్షులుగా వింధ్యారాణి, మాహినూర్, ప్రధాన కార్యదర్శిగా మనోహర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కదిరి పట్టణ శాఖ శాఖ గౌరవ అధ్యక్షులుగా బి మొయినుద్దీన్, అధ్యక్షులుగా సి మధుసూదన్, సహాధ్యక్షులుగా డి క్రిష్టప్ప, గౌసియా, ప్రధాన కార్యదర్శిగా ఎస్ భార్గవ్‌ను ఎన్నుకున్నారు.

'ఉన్నత విద్య కమిషన్' సభ్యులుగా మడకశిర వాసి

మడకశిర : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ రెగ్యులేటరీ మానిటరింగ్ కమిషన్ సభ్యునిగా మడకశిర ప్రాంతానికి చెందిన రవికిరణ్ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ రెగ్యులేటరీ మానిటరింగ్ కమిషన్ వైస్‌చైర్ పర్సన్ సహా 5 మంది సభ్యులతో కూడిన కమిషన్‌ను నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ గవర్నమెంట్ జె. శ్యామల రావు ఉత్తర్వులు జారీ చేశారు. అందులో ఈ కమిటీ వైస్ చైర్మన్‌గా పి. విజయ్‌కుమార్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఆంధ్ర యూనివర్సిటీ, కెఎస్ రవికిరణ్, మెంబర్ చార్టెడ్ అకౌంట్ పబ్లిక్ ఫైనాన్స్, పి శ్రీకాంత్ రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్వీ యూనివర్సిటీ జి శశి భూషణ్ రావు, ప్రొఫెసర్ ఈసీఈ ఆంధ్ర యూనివర్సిటీ, ఈశ్వర్ రెడ్డి రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీ, పి సోమరాజు సెక్రటరీ గాయత్రి విద్యా పరిషద్ విశాఖపట్నంను కమిటీలో సభ్యులను నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ కాల పరిధి మూడు సంవత్సరాల పాటు ఉంటుంది. ఈ కమిటీలో మడకశిర మండలం కల్లుమరి గ్రామానికి చెందిన కెఎస్. రవి కిరణ్‌ను నియమించడంతో మడకశిర ప్రాంతానికి గుర్తింపు ఇచ్చారని కల్లుమరి గ్రామపంచాయతీ సర్పంచి గంగమ్మ నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.

సజావుగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

ప్రజాశక్తి - హిందూపురం

ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు గురువారం సజావుగా జరిగాయి. పట్టణంలో 9 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 27203 మంది విద్యార్థులకు గాను 26663 మంది హాజరు అయినట్లు ఆర్ఐఒ సురేష్ తెలిపారు. అదే విధంగా ఒకేషనల్‌కు సంబంధించి 2585 మంది విద్యార్థులకు గాను 2493 మంది హాజరయ్యారని చెప్పారు.

గ్రంథాలయం తనిఖీ

పెనుకొండ : పెనుకొండ శాఖా గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి పి. రమ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మహబూబ్‌బాషా, పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రకటన

మా కక్షిదారుడు తన జీవితాన్ని శ్రీరాం లైఫ్ ఇన్సురెన్సూ పాలసీ చేసినాడు. పాలసీ నెంబరు (NP081100111604) పాలసి బాండులో అతని పేరు PEETHA VATH PEDDAMA RAJU NAIK S/o POMYANAIK అని అతని యొక్క అప్పటి రేషన్ కార్డు ప్రకారం ఉంది. (ఆ పేరు పాత పేరు). అయితే ప్రస్తుతం అతని యొక్క ఆధార్ కార్డు (368151865279) మరియు UNION Bank Penukonde A/c (090210011012246) pass Book నందు అతని పేరు Pedda Maharaj Nayak S/o P.Pomya Naik అని ఉంది. ఇది అతని కొత్త పేరు. ఈ పేరు తోనే బ్యాంక్ మరియు ఇతర లావా దేవీలు జరుపుకొనుచున్నాడు అని తెలియ తీయడం అయినది.

శ్రీనివాస్ న్యాయవాది, పెనుకొండ.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE ANANTAPUR
(In the matter of appointment of Guardian for the person of the minor Chi. K.Ramya)
G.W OP 22/2023

Between:
K.Ramanjineyulu S/o K.Chinna Sanjeevappa aged 45 years,Resident of Paragi Road Lakkappa gari colony, HINDUPUR, Sri Satya Sai Dist. ...Petitioner
and
To Whom so ever It May Concern ...Respondent

ప్రకటన

ఇందు మూలంగా యావన్మందికి తెలపడం ఏమనగా పై తెల్పిన కోర్టు నందు దాఖలు చేసిన G.W OP 22/2023 కేసులో అర్జీదారుడు / పిటిషినర్ మేరకు పిటిషినర్ తమ్ముడు కె.శ్రీనివాసులు మరియు మరదలు కె.సౌభాగ్యమ్మ ఇరువురు చనిపోవుట వలన వీరి కుమార్తె కె.రమ్యను పిటిషినర్, కె.రమ్య యోగ క్షేమాలు చూచుకోనుటకు మరియు అమ్మనాన్నలకు సంబంధించిన క్రింద కనబర్చిన షెడ్యూలు దాఖల ఆస్థులను Guardianగా చూసుకోనుటకు మరియు పిటిషినర్ తమ్ముడు కె.శ్రీనివాసులు బ్యాంక్ ఆఫ్ ఇండియా హిందూపురం నందు కుదువ పెట్టిన బంగారు ఆభరణాలు నాలుగు తులాలు మైనరుకు చెందడానికి గాను చూసుకోనుటకు ఎవరికైన అభ్యంతరాలు వున్న యెడల పై తెల్పిన కోర్టు నందు ఈ నెల అనగా 28-03-2023 ఉదయం 10-30 గంటలకు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి వారి ఆక్షేపణలు తెలుపగలరు. అట్లు ఆ దీనం హాజరు కాని యెడల, అభ్యంతరము తెలపని యెడల పిటిషినర్ దాఖలు చేసిన అర్జీమేరకు కోర్టు వారు తీర్మానింతురు అని తెలపడం అయినది.

Schedule-A

Property situated in RD & SRD of Hindupramu within the limits of Hindupur village and Municipal area in 24th Ward.

Item No.1:
Govt. Dry Part No. 1 Sy.No.92-4A Extent Ac. 0-37 cents paiki Ac.0.07 1/2 paiki 1/3rd share i.e., Ac.0.02.41 cents or 116.96 Sq.yards.

Boundaries:
East Land in same S.No, of L.Ravi; West: Land in same S.No, of K.L.Gopi; North: Open site of K.L. Hanumanthappa; South: 5 feet road and Propety of Avala Pedda Sanjeevamma In which 5 feet is left for road for ingress and egress, the remaining extent is to enjoy by K.L. Sreenivasulu.

Item No.2:
Govt. Dry Part No.1 S.No.86-2 Extent Ac. 0-66 cents paiki Ac.0.17 out of it Ac.0.14% 1/2 cents paiki 1/3rd share i.e., Ac.0.04.8 cents or 233.9 Sq.yards. **Boundaries:** East: 10 feet road left for ingress and egress and Propety of Avala Vijaya Sekhar; West: Land of Pedda Sanjeevappa; North: Open site of L.Ravi; South: Open site of Ramanjineyulu.
In which 10 feet is left for road for ingress and egress, the remaining extert is to enjoy by K.L. Sreenivasulu.
Item Nos.1 & 2 worth Rs.13,00,000/-

B' SCHEDULE

Gold Ornaments weighing about 04 tulas Worth Rs.2,00,000/-
The gold is pledged with Bank of India, Hindupur.

వాయిదా తేది:28-03-2023.

పిటిషనర్ తరపున వకీల్లు:
కె.మల్లికార్జున, యం.సుధాకర్
అడ్వకేట్స్ హిందూపురం.

మహారాజశ్రీ కదిరి సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
I.A.No:134/2022 in O.S.NO:30/2016.

Between:
తొండపాకు నరసమ్మ W/o Late పక్కీరప్ప, ఎస్సీ కాలనీ, రైల్వేగేటు దగ్గర ముదిగుబ్బ, ముదిగుబ్బ మండలం శ్రీ సత్యసాయి జిల్లా ...పిటీషనర్
V/S
సాకే హనుమంతు మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు
To
R5: బత్తిని కిరణ్ S/o Late నారాయణ,డ్రైవర్ బంగ్లా దగ్గర ముదిగుబ్బ, ముదిగుబ్బ మండలం శ్రీ సత్యసాయి జిల్లా

5వ రెస్పాండెంటుకు నోటీసు

పై దావాలోని అర్జీదారుడు పై అర్జీని గతించిన 4వ రెస్పాండెంటు వారసుడుగా 5వ రెస్పాండెంటుగా నిన్ను చేర్చుటకు పై కోర్టులో అర్జీ వేసి ఉన్నారు. 5వ రెస్పాండెంట్ అయిన నీ హాజరు నిమిత్తమై పై కోర్టులో 12/04/2023 వ తేదికి వాయిదా వేయబడినది. కావున స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనయునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది 12/04/2023
స్థలం : కదిరి

పి.రవీంద్రబాబు, యమ్.ఎ., బి.ఎల్
పిటీషనర్ తరుపు వకీలు, కదిరి

మహారాజశ్రీ కదిరి సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
I.A.No:253/2022 I.A.No:57/2016 in O.S.NO:30/2016.

Between:
తొండపాకు నరసమ్మ W/o Late పక్కీరప్ప, ఎస్సీ కాలనీ, రైల్వేగేటు దగ్గర ముదిగుబ్బ, ముదిగుబ్బ మండలం శ్రీ సత్యసాయి జిల్లా ...పిటీషనర్
V/S
సాకే హనుమంతు మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు
To
R5: బత్తిని కిరణ్ S/o Late నారాయణ,డ్రైవర్ బంగ్లా దగ్గర ముదిగుబ్బ, ముదిగుబ్బ మండలం శ్రీ సత్యసాయి జిల్లా

5వ రెస్పాండెంటుకు నోటీసు

పై దావాలోని పిటీషనర్ అర్జీలోని I.A.57/2016 లో 4వ రెస్పాండెంటుకు 5వ రెస్పాండెంటుకు వారసుడుగా చేర్చుటకు ఆలస్యముగా అర్జీ వేసి ఉన్నారు.పై అర్జీలో 5వ రెస్పాండెంట్ అయిన నీ హాజరు నిమిత్తమై పై కోర్టులో 12/04/2023 వ తేదికి వాయిదా వేయబడినది. ఖుద్దున కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనయునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది 12/04/2023
స్థలం : కదిరి

పి.రవీంద్రబాబు, యమ్.ఎ., బి.ఎల్
పిటీషనర్ తరుపు వకీలు, కదిరి

మహారాజశ్రీ కదిరి సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
I.A.No:135/2022 I.A.No:57/2016 in O.S.NO:30/2016.

Between:
తొండపాకు నరసమ్మ W/o Late పక్కీరప్ప, ఎస్సీ కాలనీ, రైల్వేగేటు దగ్గర ముదిగుబ్బ, ముదిగుబ్బ మండలం శ్రీ సత్యసాయి జిల్లా ...పిటీషనర్
V/S
సాకే హనుమంతు మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు
To
R5: బత్తిని కిరణ్ S/o Late నారాయణ,డ్రైవర్ బంగ్లా దగ్గర ముదిగుబ్బ, ముదిగుబ్బ మండలం శ్రీ సత్యసాయి జిల్లా

5వ రెస్పాండెంటుకు నోటీసు

పై దావాలోని అర్జీదారుడు రెస్పాండెంట్లు మీద I.A.57/2016 అర్జీ వేసి వున్నాడు. అర్జీలో 4వ రెస్పాండెంటు వారసుడుగా పై అర్జీలో 5వ రెస్పాండెంటుకు చేర్చుటకు అబేట్ మెంట్ కొరకు పై అర్జీ వేసి వున్నారు. 5వ రెస్పాండెంట్ అయిన నీ హాజరు నిమిత్తమై పై అర్జీ 12/04/2023 వ తేదికి పై కోర్టులో వాయిదా వేయబడినది. స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనయునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది 12/04/2023
స్థలం : కదిరి

పి.రవీంద్రబాబు, యమ్.ఎ., బి.ఎల్
పిటీషనర్ తరుపు వకీలు, కదిరి